వర్మీ కంపోస్టుతో నేలలు సారవంతం

నిస్సాహాయిత నేలలో సేంద్రీయ కర్బనం ఎంతో మేలు

అమెరికాకు చెందిన బీసీఐ ప్రతినిధి కార్ని



నవతెలంగాణ-శాయంపేట : నిస్సహాయిత నేలల్లో సేంద్రియ కర్బనం ఎంతో మంచిదని అమెరికాకు చెందిన బీసీఐ ప్రతినిధి కార్ని అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం, గంగిరేణిగూడెం గ్రామంలో ఆదివారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్ట్ కార్యక్రమాలను బీసీఐ ప్రతినిధి కార్ని, వాతావరణ మార్పు ప్రోగ్రాం కోఆర్డినేటర్ దివ్య సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ పంటల దిగుబడి సాధించడం కోసం నేలలో రసాయనిక ఎరువులను వాడడం వల్ల నేలలో నిస్సహాయిత స్థితిలో మారి సరైన దిగుబడులు రాక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజ్వల్ సహకారంతో గ్రామాలలో మహిళలతో తయారు చేస్తున్న వర్మి కంపోస్టును వినియోగించుకోవాలని సూచించారు. నేలల్లో రసాయనక ఎరువులకు బదులుగా ప్రత్యామ్నాయంగా వర్మి కంపోస్టును, సేంద్రియ కర్బనం వేయడం వల్ల నేల సారవంతంగా మారి నాణ్యమైన దిగుబడిని సాధించుకోవచ్చని తెలిపారు. వాతావరణంలో మార్పులకు అనుకూలంగా ప్రత్యమ్నయ మార్గాలకు రైతులందరూ సహకరించాలని, నేలల్లో రసాయనిక ఎరువులు, పురుగుమందులను వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ద్రవ, ఘన పదార్థాలను వినియోగించుకోవాలని సూచించారు. ని ద్వారా వాతావరణకు మార్పులకు అనుగుణంగా మారడం వల్ల నేల సారవంతమై నాణ్యమైన దిగులు సాధించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ అసోసియేట్ డైరెక్టర్ పుల్లారు వంశీకష్ణ, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఏ. శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి, పి యు మేనేజర్లు ప్రియాంక రెడ్డి, బత్తిని శ్రీనివాస్, అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

సోమవారం | ఫిబ్రవరి 26, 2024 | www.navatelangana.com



మార్చి 8న 'తాడు గుంజుడు' పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మార్చి 8న శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీపర్వతాల శివాలయం ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, పర్వతాల శివాలయం ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా తాడు గుంజుడు పోటీల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండో బహుమతి రూ.30వేలు, మూడో బహుమతి రూ.20వేలు, నాల్గో బహుమతిగా వెయ్యి రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన తెలి పారు. శివరాత్రి ఉత్సవాలను నిర్వ హించుటకు ప్రముఖులతో కమిటీని ఏర్పాటు చేయ నున్నట్టు పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్దన్, వేణుగోపాల్, జంగిలి భాస్కర్ ఉన్నారు.



'మెపా'ను రాజకీయాలకు తాకట్టు పెట్టొద్దు

నవతెలంగాణ-నర్సంపేట

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్‌ను (మెపా) రాజకీయాలకు తాకట్టుపెడితే సహించేది లేదని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని మెపా డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ మెపా పేరును కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీరిని ముదిరాజ్ జాతీ ద్రోహులుగా తరిమికొట్టాలన్నారు. స్వార్థ ప్రయోజనం కోసం ఎన్నికల్లో సమావేశాలు నిర్వహిస్తుండడం వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.ఇలాంటి చర్యలను సహించేది లేదని మెపా రాజకీయ పార్టీలకు అమ్ముడు పోదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మెపా డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి, పిట్టల కుమార్, చిరంజీవి, నిమ్మనబోయిన అశోక్, మహేందర్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 29న విజయ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న విజయ సంకల్పయాత్రకు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని భూపాలపల్లి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నరేంద్ర మోడీని మూడోసారి ప్రధాన మంత్రిగా చేయాలని, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోత్కూరి సత్యనారాయణ, కిసాన్మోర్చా మండల అధ్యక్షులు చిట్టిరెడ్డి మల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు కోమటి రాజశేఖర్, కడారి చంద్రమౌళి, తిరుపతి, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.



నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీరంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణంకోసం కీ.శే.లు డాక్టర్ రామస్వామి పెద్ద కుమారుడు విద్యాసాగర్-రేణుక దంపతులు తమవంతు సాయంగా లక్షా పదకొండువేల16లు నగదు రూపంలో అందజేశారు. వారికి స్థానిక మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడులు హేయమైన చర్య

ఉత్తర తెలంగాణ మాల జేఏసీ చైర్మన్ రంజిత్

నవతెలంగాణ-గీసుగొండ

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న జర్నలిస్టులపై రౌడీ మూఖల దాడులు హేయమైన చర్య అని ఉత్తర తెలంగాణ మాల జేఏసీ చైర్మన్ తుప్పరి రంజిత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంజిత్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర గణనీయమైనదని ఆయన జర్నలిస్టులను కొనియాడారు.స్వార్థపూరిత రాజకీయాలు చేస్తూ జర్నలిస్టులపై దాడులకు దిగడం సబబు కాదని హెచ్చరించారు. మన తెలంగాణం,న్యూస్ లైన్ శంకర్ పై జరిగిన దాడులకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ రౌడీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రౌడులపై చర్యలు తీసుకొని యెడల ప్రజా సంఘాల మద్దతుతో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

నర్సంపేటకు డీఫ్లోరైడ్ ప్రాజెక్టు !

అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన..

అశోక్‌నగర్ జలాశయానికి జీవం..

ఫలిస్తే పట్టణానికి శాశ్వత తాగు నీటి వనరు..

నవతెలంగాణ-నర్సంపేట

ఏండ్ల తరబడి కలుషిత నీటి సరఫరాకు నిలయమైన నర్సంపేట పట్టణానికి డీఫ్లోరైడ్ ప్రాజెక్టు ప్రత్యమ్నాంగా నిలువబోతుంది..మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటా నీరందించే పనులు మరికొద్ది రోజుల్లో చేరువ కాబోతున్నప్పటికీ తాగు నీటి ఎద్దడి సమస్య తీరేటట్టు లేదు. నీటి సరఫరాలో ఇప్పటికే అనేక అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ క్రమంలో ప్రత్నామ్నాంగా అశోక్‌నగర్ డీఫ్లోరైడ్ ప్రాజెక్టుకు తిరిగి జీవం పోసేందుకు కసరత్తు చేస్తున్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న పట్టణానికి శాశ్వత తాగునీటి వనరులను అందుబాట్లోకి తీసుకరావడానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సంకల్పించారు. ఇటీవల అసెంబ్లీలో ఎమ్మెల్యే పట్టణానికి శాశ్వత తాగునీటి వనరుల అవశ్యకతను వివరిస్తూ ఇందుకు డీఫ్లోరైడ్ ప్రాజెక్టే ప్రత్యమ్నాయం అంటూ ప్రస్తావించారు. నిరుపయోగంగా ఉన్న డీఫ్లోరైడ్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని లేదా మున్సిపాలిటీకి బదిలీ చేసి తిరిగి ఉపయోగంలోకి తీసుకరావాలనే ప్రతిపాదనలు తెరమీదికొచ్చాయి. ఇక మూత పడిన డీఫ్లోరైడ్ ప్రాజెక్టు తిరిగి పునప్రారంభమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. శాశ్వత తాగునీటి వనరుల కోసం ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





మిషన్ భగీరథ ఎఫెక్టు..నిరుపయోగమైన ప్రాజెక్టు..

2016లో మిషన్ భగీరథ పథకం ప్రారంభమైన కొన్నాళ్లకే డీఫ్లోరైడ్ ప్రాజెక్టును మూతేశారు. దీనికింద పని చేస్తున్న 31 మంది అవుట్ సోర్సింగ్ కార్మికుల్లో కొందరిని మిషన్ భగీరథలో విలీనం చేశారు. జలాశయం ఉపయోగంలో లేనందున ఇన్‌టెక్ వెల్ మోటర్‌లు, పంప్‌హౌజ్‌లో ఫిల్టర్‌బెడ్‌లు నిరుపయోగంగా మారాయి. మోటర్‌లు పని చేయకుండా పోయాయి. కాగా మిషన్ భగీరథ పథకం ద్వారా ఖమ్మం జిల్లా పాలేరులోని రిజర్వాయర్ నుంచి నియోజకవర్గంలోని గ్రామాలకు మంచి నీటిని సరఫరా అవుతుంది. నాణ్యత లోపించిన పైప్‌లైన్‌లు, నిర్వహన లోపాల వల్ల ఇప్పటికీ నీటి సరఫరాలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పలు వార్డుల్లో ట్రయల్ రన్‌కు పరిమితమైంది. ఇంకా పైప్‌లైన్ పనులు పూర్తయితే తప్పా పట్టణ ప్రజలకు ఏ మేరకు తాగు నీరు అందుతుందనేది చెప్పలేని పరిస్థితి. ఇక పట్టణంలో ఇప్పటి వరకు పాకాల వాగు నుంచే నీటి సరఫరా చేస్తున్నారు. మున్సిపాలిటీ అప్‌గ్రేడ్ కాకముందే ఫిల్టర్ బెడ్‌లు కాలం చెల్లిపోయి ఉన్నాయి. మరమ్మతులు చేసినా ప్రయోజనం లేదని వదిలేశారు. అప్పటి నుంచి కుళాయిలకు కులుషిత నీరు సరఫరా అవుతుంది. ఫలితంగా పట్టణ ప్రజలు ఇప్పటికీ వాటర్ ప్లాంట్‌ల వద్ద నీటిని కొనుగోలు చేసుకోవాల్సి వస్తుంది. యేండ్లు గడిచినా ఇప్పటికీ ఇంటింటా శుద్ధి నీరు ఇంకా కార్యరూపం దాల్చలేదు.

లక్ష్యం నెరవేరక ముందే మూత పడిన డీఫ్లోరైడ్ ప్రాజెక్టు..

2024నాటికి నియోజకవర్గంలో 130ఆవాస గ్రామాలను ఫ్లోరైడ్ రహితంగా చేయాలనే లక్ష్యంతో ప్రాజెక్టును నిర్మించారు. ఫ్లోరైడ్ రహిత మంచి నీటిని అందించడానికి 1997లో అప్పటి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చోరువతో ప్రభుత్వంచే అశోక్ నగర్‌లో జలాశయం, జంగాలపెల్లితండాలో పంప్‌హౌజ్ వద్ద ఫిల్టర్‌బెడ్, ఓహెచ్‌బీ ట్యాంకులను నిర్మించారు. ఆవాస ప్రాంతాల్లో పైప్‌లైన్ వేసి ట్యాంకులను నిర్మాణం చేశారు. ఈ ప్రాజెక్టు ప్రారంభం నుంచి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ సాగిందనే చెప్పాలి. 158 మిలియన్ ఘనపుఅడుగుల సామర్థ్యం కలిగిన అశోక్‌నగర్ జలాశయంలోకి సమీపంలోని పాకాల నీటిని మళ్లించడానికి సంకల్పించారు. రైతుల తిరుగుబాటుతో వెనక్కి తగ్గి రిజర్వాయర్‌కు డీబీఎం 38/11ఆర్ ఉప కాల్వను అనుసంధానం చేశారు. ఈ కాల్వ నుంచి జలాశయానికి నీరు రావడం కష్టతరంగా మారింది. కొన్నాళ్లగా ఈ జలాశయానికి శాశ్వత నీటి వనరులు కొరవడి కేవలం వర్షకాలానికే పరిమితమైంది. పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ పలుమార్లు పగలడంతో మేడపల్లి వంటి ప్రాంతంలోని సంప్‌హౌజ్‌ల నుంచి నీటి సరఫరా చేయలేకపోయారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పదవీలో ఉన్నప్పుడు జలాశయంపై భాగంలోని దుసముద్రం వరద కాల్వను మళ్లించారు. రూ.3కోట్లతో పాకాలవాగుపై చెక్ డ్యామ్‌లు నిర్మించి ఎత్తిపోతలతో నీటిని తరలించే ప్రయ్నతం చేశారు. పలు ఆటంకాలతో ఈ ప్రయత్నం అర్థాంతరంగా నిలిచి పోయింది. దుసముద్రం వరద కాల్వ తవ్వకం ద్వారా జలాశయంలోకి సమృద్ధిగా నీరు చేరుకుంటున్నందున కొన్నాళ్ల పాటు నీటి సరఫరా గాడిన పడింది. కాగా 2014లో అప్పటి మున్సిపల్ పాలకవర్గం పట్టణానికి శాశ్వత నీటి వనరులు కల్పించడానికి ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు పంప్‌హౌజ్ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ వేయడానికి నిధులు కూడా మంజూరయ్యాయి. ప్రస్తుతం ఉన్న పైప్‌లైన్ ద్వారా జెడ్పీ బాలుర పాఠశాల, బొందబడి, వల్లబ్‌నగర్ ట్యాంకుల ద్వారా ఈ ప్రాజెక్టు నీటిని తాత్కళికంగా సరఫరా చేశారు.

డీఫ్లోరైడ్ ప్రాజెక్టుతో పట్టణానికి శాశ్వత తాగు నీటి వనరులు

డీఫ్లోరైడ్ ప్రాజెక్టును మున్సిపాలిటీకి అప్పగించినట్లయితే పట్టణానికి శాశ్వత తాగు నీటి అవసరం తీరుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతుంది. సుమారు 50వేలకుపైగా జనాభా కలిగిన పట్టణంలో 13,756 నల్లాలు కలిగిన ఇండ్లు ఉన్నాయి. ఈ సంఖ్య భగీరథ పైప్‌లైన్ పూర్తి అయినట్లయితే పెరిగే అవకాశం లేకపోలేదు. కేవలం మిషన్ భగీరథ పథకంపై ఆధారపడితే భవిష్యత్‌లో ఆటంకాలు ఎదురై తాగు నీటి ఎద్దడి సమస్య ఎదురైయ్యే అవకాశం లేకపోలేదు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారించడానికై డీఫ్లోరైడ్ ప్రాజెక్టును గ్రిడ్ ఆధ్వర్యంలో నిర్వహించాలని లేదా మున్సిపాలిటీకి బదిలీ చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ప్రభుత్వం కూడా సానుకూలతగా స్పందించింది. ఈ ప్రాజెక్టులోని ఫిల్టర్ బెడ్‌లు 2050 వరకు పెరిగే జనాభాకు నీటిని సరఫరా చేసే సామార్థ్యం కలిగి ఉన్నాయని ఇంజనీరు అధికారులు పేర్కొన్నారు. ఎనిమిదేండ్లగా నిరుపయోగంగా మారిన రాక్ సాండ్ ఫిల్టర్ బెడ్‌లను మరమ్మత్తు చేయాల్సి ఉంది. పంప్‌హౌజ్‌లో కొత్త మోటర్‌లు అమర్చడం, పైప్‌లైన్‌ల విస్తరణ తదితర పనులకై రూ.10కోట్లు నిధులు అవసరం కానుందని ఇంజనీరు అధికారులు చెప్పారు. ప్రభుత్వం సత్వరమే ప్రాజెక్టును మున్సిపాలిటీకి బదిలీ చేయడం లేదా వాటర్ గ్రిడ్ కార్పొరేషన్ నేరుగా ప్రారంభించి శాశ్వతంగా తాగునీటి ఇబ్బందులను నుంచి గట్టెక్కించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



నియంత పాలన సాగిస్తున్న బీజేపీ సర్కార్

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామస్వామి

- రైతులపై కాల్పులను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-వరంగల్/కాశిబుగ్గ



కేంద్రంలోని నరేంద్రమోడీ నేతత్వంలో నియంతపాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. గిట్టుబాటు ధరల కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ ఆదివారం కరీమాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నల్లాబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ గిట్టుబాటు ధర కోసం శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులపై పంజాబ్ హర్యానా సరిహద్దులో పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో కరణ్‌సింగ్‌తో పాటు మరో ఐదుగురు రైతులు మరణించారని, దీని వెనకాల ప్రధాని మోడీ హస్తం ఉందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, కార్మికులకు కనీస వేతనాలు అమలు పరచకుండా వారి హక్కులకు భంగం కలిగిస్తూ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఊడిగం చేస్తూ ఈ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నియంత పాలన సాగి స్తుంద న్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం రైత ులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని, పోలీసు కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం చెల్లించి, వారి కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రైతులు కార్మికులు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటియూ నాయకులు రాఘవరెడ్డి, యాకూబ్ పాషా, యాదగిరి, మహబూబ్, సదానందం, రాజ్ కుమార్, ఇస్మాయిల్, పెంటయ్య పాల్గొన్నారు.



అనుదీప్‌శర్మకు డాక్టరేట్ పట్టా

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రధాన పూజారి తాటిపాముల అనుదీప్‌శర్మ ఆస్ట్రాలజీ స్పిరిచ్వాల్టి రీసెర్చ్ విభాగంలో గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తమిళనాడులోని హుస్సూర్‌లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆది వారం పట్టభద్ర పంపిణీ కార్య క్రమం జరుగగా, అనుదీప్‌శర్మ గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి, తమిళ నాడు ప్రభుత్వానికి అనుదీప్‌శర్మ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. డాక్టరేట్ పట్టా అందుకున్న అనుదీప్ శర్మను స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలి

నవతెలంగాణ-నర్సంపేట

మొక్కలు నాటి పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పద్మశ్రీ అవార్డు గ్రహిత, వనజీవి రామయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని విజడమ్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు వేడుకలో ముఖ్యఅతిథిగా రామయ్య దంపతులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా అటవీలు అంతరించిపోతున్న తరణంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే మొక్కల పెంపకం అవశ్యకతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. లేకపోతే భవిష్యత్‌లో ఆక్సిజన్‌ను కొనుగోలు చేయాల్సిన అవసరాలు ఎదురైతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుల్లో ప్రతిభను చాటుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ వ్యవస్థాకులు అన్నం శ్రీనివాస్, ప్రధాన వక్తగా పూర్ణిమ, లీడ్ ఫౌండేషన్ నిర్వాహకులు కాసుల రవి కుమార్ పరీక్షలకు సన్నద్ధం కావడానికి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌డీ.జహంగీర్, డైరెక్టర్ ఎస్‌డీ. జావెద్, అకాడమిక్ అడ్వైజర్ నాజిఅయా, ఇక్బాల్, ప్రీస్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, వైఎస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, హారిక, వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, రఘుపతి, రవీందర్, కుమారస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మేదరిల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హన్మకొండ



మేదరి (మహేంద్ర)ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ హన్మకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో మెదరిలకు మెగా వివాహ పరిచయ వేదిక కాకతీయ యూనివర్సిటీ రోడ్ రెడ్డి కాలనీలోని శారదా గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. వెనుకబడ్డ మేదరి కుల అభివద్ధి కోసం తాను ఎల్లవేళలా వెన్నంటి ఉంటానని, వారి అభివద్ధికి ఎళ్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. మేదరిలకు స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మేదరి ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాలను వారు హర్షించి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రతాపగిరి ప్రసాద్ అధ్యక్షతనలో ఈ వివాహ పరిచయ వేదికలో 700మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి దీకొండ సరిత, కోశాధికారి దండుగుడుం ఉపేందర్, ప్రచార కార్యదర్శి చందా రాజేందర్, స్వరాజ్యం, న్యాయ సలహాదారు దీకొండ సర్వమోహన్దారి, సంఘం శాశ్వత ప్యారసాని బాలరాజు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు అలిపిరెడ్డి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని ఎల్కతుర్తి ఎస్సారెస్పీ కాలువలో పడి వరంగల్ ఉర్సు కరీమాబాద్‌కు చెందిన దూడ రవితేజ (26) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దూడ రవితేజ ఆదివారం నర్సింగరావుపల్లి గ్రామంలో తన స్నేహితుడి తాత దినకర్మకు వెళ్లాడు. ఈ క్రమంలో సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద బహిర్భూమికి తన బావ రోహిత్‌తో కలిసి వెళ్లాడు. నీటి కోసం కెనాల్‌లోకి దిగే క్రమంలో అందులో పడి మృతి చెందాడు. మృతుడికి వరుసకు అన్న అయిన దూడ పవన్‌కుమార్ అనే వ్యక్తి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.





సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పరంజ్యోతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశాయిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్ను పరంజ్యోతి ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని రేవంత్‌రెడ్డిని కోరినట్టు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్‌మున్షిలను కలిసి వరంగల్ పార్లమెంటు టికెట్ తనకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

'మల్లు' దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవిల సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ చోటు, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ జెడ్పీటీసీ కమ్మగొని ప్రభాకర్‌గౌడ్, మాజీ టీపీసీసీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గాదె వినీల్ తన సోదరుడు అరుణ్‌కుమార్‌తో కలిసి శనివారం ద్విచక్ర వాహనంపై మండలంలోని ఏనుగల్లు వెళ్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో వినీల్ అనే వ్యక్తి తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అరుణ్‌కుమార్ చికిత్స పొందుతున్నాడు. మతుడి తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు.

సదానందంకే పార్లమెంటు టికెట్ ఇవ్వాలి

కాంగ్రెస్ అధిష్టానానికి పైడిపల్లి ప్రజల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ టికెట్ పరికి సదానందంకే కేటాయించాలని వరంగల్ మండలం పైడిపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పైడిపల్లిలో గ్రామ పెద్దలు ప్రజలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పైడిపల్లి గ్రామానికి చెందిన పరికి సదానందం నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి విద్యుత్ సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ విద్యుత్ ఇంజనీర్ల సంఘంలో అంచలంచలుగా ఎదిగి, ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఒక ప్రక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరో ప్రక్క పైడిపల్లి గ్రామాభివద్ధికి ఎంతో సహకరించాడని గుర్తు చేశారు. సదానందంకు ఎంపీ టికెట్ కేటాయిస్తే పార్టీలకు అతీతంగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలు జన్ను అరుణాకర్, సుధాకర్, ప్రభాకర్, రత్నాకర్, రాజు, చరణ్, నరేష్, శ్రీను, సజన్, తదితరులు పాల్గొన్నారు.



మాదిగ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

బీఆర్ఎస్ పార్టీ నుంచి మాదిగ సామాజికవర్గానికి వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని కోరుతూ హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని ఇంటి దగ్గర బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్‌కు మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు సీనపెల్లి కొమురయ్య, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి నిరంజన్, రాష్ట్ర నాయకులు మనోహర్, పరంజ్యోతి పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కె శ్రీనివాసరెడ్డిని నియమించటం పట్ల గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాసరెడ్డిని నియమించిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల సాధనలో ఎంతో అనుభవం ఉన్న శ్రీనివాసరెడ్డి నియామకంతో తెలంగాణలోని వర్కింగ్ జర్నలిస్టులకు మంచి రోజులు వచ్చినట్లుగా భావిస్తున్నామన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల కోర్కైన నివేశన స్థలాల కేటాయింపుకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

టీయూడబ్ల్యూజే హర్షం

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కె .శ్రీనివాస్‌రెడ్డిని నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, గుంటి విద్యాసాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్, పివి మదన్‌మోహన్ హర్షం వ్యక్తం చేశారు.

ప్రతిభతో పథకాలు సాధించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ



క్రీడాకారులు తమ ప్రతిభతో పథకాలు సాధించి జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. రాము మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభమైన రాము స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత స్మార్ట్ ఫోన్లకు, సోషల్ మీడియాకు అలవాటు పడి శారీరక శ్రమలేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. అలాంటి వారికి క్రీడా ప్రాంగణాలే ప్రత్యామ్నాయాలని సూచించారు. టోర్నమెంట్ నిర్వాహకులు, జిల్లా క్రికెట్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మార్నేని ఉదయభానురావు మాట్లాడుతూ రాము మిత్రమండలి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని క్రీడ ప్రేమికుడిగా రాము క్రీడాకారులకు తన వంతు కషిగా సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 50 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఇందులో విజేతగా నిలిచిన జట్టుకు రూ. 50వేల నగదు బహుమతి రన్నరప్ జట్టుకు రూ.30 వేల నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లను ఎమ్మెల్యే పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ విద్య సంస్థ అధినేత పరంజ్యోతి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అజీజ్ ఖాన్, రాము కుటుంబ సభ్యులు కరణ్, మనీష్, విక్రమ్ రావు, అక్షిత్, తాళ్లపెల్లి జైపాల్, బండారి ప్రభాకర్, మట్టెడ కుమార్ సీనియర్ క్రీడాకారుడు రమణ, క్రికెట్ కోచ్ మహమ్మద్ అఫ్జల్, ఎర్ర సుమన్, తాళ్లపెల్లి సాగర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల దాడి అమానుషం

కాంగ్రెస్ నాయకుల మెప్పు కోసమే దాడి
బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే 27న చలో ఆత్మకూర్
ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-హన్మకొండ



అగ్రం పహాడ్ జాతరలో తలెత్తిన చిన్న వివాదాన్ని సాకుగా చూపిస్తూ 12మంది బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి పరకాల ఏసీపీ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్సై విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మేడారం తర్వాత పెద్ద జాతరైన అగ్రం పహాడు జాతరకు దర్శనం కోసం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్నానని, ముందుగానే ఏసీపీ, ఆలయ ఈవోకు సమాచారం ఇచ్చి వెళ్లిన అక్కడ ప్రధాన గేటు మూసి వేయించారు. దాంతో ధర్మారెడ్డితో ఉన్న పార్టీ కార్యకర్తలు మరికొంత మంది భక్తులు గేటు వద్దకు చేరి జై తెలంగాణ, జై చల్లా అంటూ నినాదాలు చేయగా అధికారులు వచ్చి గేటు ఓపెన్ చేశారు. అధికారులు గేటు ఓపెన్ చేయగానే మంది ఎక్కువగా ఉండటం వల్ల ఒకేసారి నెట్టుకుంటూ వెళ్లడం జరిగిందని, దానిని సాకుగా చూపించి అదే జాతరలో పని చేస్తున్న కానిస్టేబుల్ చేత విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు12 మందిపై 143, 149, 353 సెక్షన్ల కింద అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు బనాయించడంతో పాటు తెల్లవారుజామున 12మంది ఇండ్ల పైన దాడి చేసి దొంగలను ఈడ్చి కెళ్లినట్టు ఈడ్చి కెళ్లి హనుమకొండ లోని టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి తీసుకువచ్చి బట్టలు విప్పించి దాడి చేశారని తెలిపారు.ఈ విషయమై వరంగల్ పోలీస్ కమిషనర్ దష్టికి తీసుకెళ్లగా 24గంటల్లో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కడియం తెలిపారు. సీపీ మాటను గౌరవించి టైం ఇస్తున్నామని, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోతే 27న చలో ఆత్మకూర్‌ను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి పోలీస్‌స్టేషన్ ముందు నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయించి దాడి చేయించడమేన అని ఆయన ప్రశ్నించారు.

అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షు

అన్ని దానాకెల్లా అత్యుత్తమమైనది అవయవదానం
మానవత్వంతో అమరత్వం
డీజీపీ కార్యాలయ అడ్మిన్ ఎస్పీ నాగరాజు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షను అందింవచ్చని, అన్ని దానాకెల్లా అవయదానం గొప్పదని డీజీపీ కార్యాలయ అడ్మిన్ ఎస్పీ నాగరాజు అన్నారు. శనివారం సాయంత్రం పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో మానవ అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాగరాజు పాల్గొని మాట్లాడుతూ నేత్ర దానంతో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షను అందింవచ్చని, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగపడ వచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని కోరారు. తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులకు అవయవదానంపై అవగాహన కల్పిం చడంతో పాటు అవయవదానానికి ముందుకు వచ్చేలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గాదె వెంకట్రామయ్య పాల్గొన్నారు. అనంతరం అతిధులు అవయవ దానం పై డాక్టర్ పరికిపండ్ల అశోక్ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి, పాల్గొన్న వారిచే అవయవదానం చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ డి.టి చారి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్, ఎన్‌సీసీ ఇంచార్జ్ డాక్టర్ కల్పన, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ రేణుక పాల్గొన్నారు.

స్మశానవాటిక అభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ కాజీపేట



మడికొండలోని స్మశానవాటికలో అభివద్ధి పనుల కోసం మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించగా కార్యక్రమంలో 46 వ డివిజన్ కార్పొరేట్ మునగాల సరోజన కరుణాకర్ పాల్గొన్నారు. అనంతరం వైకుంఠధామం అభివద్ధి కోరాజు నూతన జేఏసీ అభివద్ధి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సరోజన కరుణాకర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా, మెరుగైన రవాణా కోసం రోడ్ల విస్తరణ, మురుగునీటి పారుదల వ్యవస్థ, వైకుంఠధామాలను నిర్మిస్తున్నామని, స్మశాన వాటికలో భూమిని చదును చేయించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలోని మడికొండలో మోడల్ వైకుంఠధామం నిర్మించాలని సదుద్దేశంతో నగరాల్లో, మడికొండలో అద్దె ఇండ్లల్లో ఎవరైనా కాలం చేస్తే ఇంటి యజమానుల నుంచి అవమానాలు ఎదురయ్యేవనీ, అలాంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా స్మశాన వాటికలో ప్రత్యేక గదులు నిర్మించడం కొరకు కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెట్టం సాంబయ్య ఉపాధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బిక్షపతి గాండ్ల, ముఖ్య సలహాదారులు దువ్వ నవీన్, బొల్లికొండ వినోద్ కుమార్, బుర్ర రాజ్ కుమార్, కష్ణమూర్తి, బుర్ర శ్రీధర్, రవీందర్, రఘు చందర్, బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, కుమార్ బాబు ,అల్లం శ్రీనివాస్, పల్లపు అర్జున్, రాజు, కొప్పుల నవీన్ పాల్గొన్నారు.



ఐహెచ్ఎస్ విద్యార్థికి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇండియన్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థి ప్రజ్వల్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థి అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 18వ తారీకు డిస్ట్రిక్ లెవెల్‌లో జరిగిన అబాకస్ పరీక్షలో భాగంగా ఇండియన్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు కొంతమంది స్టేట్ లెవెల్‌కి ఎంపికయ్యా రాన్నారు. ఫిబ్రవరి 25వ తారీకు హైదరాబాదులో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ యాప్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ పరీక్షలో ఇండియన్ హై స్కూల్‌లో 5 - గ్రేడ్ చదువుతున్న విద్యార్థి ప్రజ్వల్ రెడ్డి అత్యంత ప్రతిభ కనబర్చి తన సత్తాను చాటుకోవడం హర్షణీయమన్నారు. స్టేట్ లెవెల్ అబాకస్ లో ప్రథమ బహుమతిని అందుకొని ఇండియన్ హై స్కూల్ కి గర్వకారణంగా నిలిచాడని ఆయన పేర్కొన్నాడు. ప్రతిభ కనబర్చిన ప్రజ్వల రెడ్డిని ఉపాధ్యాయులు, ఇండియన్ హై స్కూల్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండ కార్తిక్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



హనుమకొండ జిల్లా మెపా కమిటీ నియామకం

నవతెలంగాణ కాజీపేట

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ మెపా జిల్లా సమావేశం కాజీపేటలోని జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై హనుమకొండ జిల్లా కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా నూనె శివకుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యాంసుందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు సార సతీష్ ముదిరాజ్, గోనెల విజేందర్, జాయింట్ సెక్రటరీ దండు గంగాదర్, అంబటి కుమార్ ముదిరాజ్‌లను నియమించి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్తులు సరైన రిజర్వేషన్లకు నోచుకోవడం లేదని, వెంటనే ప్రస్తుతం ఉన్న బీసీ డీ గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని మెపా ఉద్యమిస్తున్నదన్నారు. తమను వెంటనే బీసీ-ఏలోకి మార్చాలని, వచ్చే లోక్ సభ ఎన్నికల లోపే కులగణన చేసి ముదిరాజ్ జనాభాను క్షుణ్ణంగా లెక్కించాలని, అందుకు కావాల్సిన కార్యాచరణ ప్రారంభించేలా కషి చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోనాల రమేష్, సింగారపు రామకష్ణ, నీరటి రాజు, కాజీపేట మండలం అధ్యక్షులు కనుకుంట్ల రవి, గోనెల విజేందర్, మహేష్ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

మధు హాస్పిటల్ ప్రారంభోత్సవంలో
అజర హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సుధాకర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పేదలకు అందుబాటు ఫీజులతో మెరుగైన వైద్య సేవలందించాలని అజర హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ అన్నారు. ఆదివారం కేయూ సెకండ్ గేట్ ప్రాంతంలో డాక్టర్ గుత్తికొండ లక్ష్మీ నారాయణకు చెందిన మధు హాస్పటల్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ గోదావరిఖని సింగరేణి ఏరియాలో లక్ష్మీనారాయణ వైద్య సేవలందించారని తెలిపారు. కష్ణ ఫార్మసీ ప్రొపోరేటర్ గుత్తికొండ త్రిశూల్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలందరూ డాక్టర్ లక్ష్మీనారాయణ వైద్య సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుత్తికొండ త్రిశూల్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ కే .అనితరెడ్డి, వి. కిషోర్. కె. సాగర్, అనిల్, డాక్టర్ అప్పల సుధాకర్డా, డాక్టర్ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

'సదానందంకు ఎంపీ టికెట్ కేటాయించాలి'

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకుడు పరికి సదానందంకు0 వరంగల్ ఎంపీ కేటాయించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేగుల ముదిరాజ్, వివిధ జిల్లాలకు సంబంధించిన నాయకులు కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. సదానందం పార్లమెంట్లో బరిలో నిలవడానికి ఉత్సాహంతో ముందుకు రావడాన్ని హర్షిస్తూ వారి నిర్ణయాన్ని అభినందించారు.

'ప్రభుత్వ భూములు కేటాయించాలి'

జీఎంపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ భూములను, చెరువు శిఖంలో తుమ్మ చెట్లను గొర్రెలు మేకల మేత కోసం 559 ,1016 జీవో ప్రకారం గొర్ల కాపరుల సహకార సంఘాలకు కేటాయించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమి అక్రమణకు గురవుతుందని ఆరోపించారు. వెంటనే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని ఈ జీవోల ప్రకారం గొర్లకాపరుల సొసైటీలకు ప్రభుత్వ భూములను, చెరువుల శిఖరం తుమ్మ చెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని షెఫర్డ్ లింగయ్య హెచ్చరించారు.

ఉత్సవ విగ్రహాలకు 41వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలోని శ్రీ వీరన్న గుట్ట శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళి ఉత్సవ విగ్రహాలు (41,116 వేల విలువైనవి) రిటైర్డ్ ప్రొఫెసర్ కేమిడి ఐలయ్య ఛాయాదేవి దంపతులు, ప్రొఫెసర్ ఐలయ్య కూతురు,అల్లుడు శీలంపల్లి శివాని వేణుగోపాల్ దంపతులు ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కమిటీ సభ్యులు విరాళాలు సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సత్తయ్య, ఎంపిటిసి భిక్షపతి, నాగరాజు, వెంకటేష్, పి. నాగరాజు, ఏదునూరి వీరయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎన్నికల అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మూడు రోజుల శిక్షణ నిర్వహిస్తున్నందున ఈ నెల 26న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఇస్తున్న శిక్షణకు అధికారులు వెళ్తున్నందున వారు ఎవరు అందుబాటులో ఉండకపోవడంతో రద్దు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు గమనించి ప్రజావాణిలో దరఖాస్తులను ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రావద్దని ఆయన కోరారు.

సమస్యల వలయంలో సర్కారు దవాఖాన

- యూపీహెచ్‌సీ, సీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది కొరత
- సీహెచ్‌సీలో యూపీహెచ్‌సీ సిబ్బంది సేవలు
- నిరుపయోగంగా మార్చురీ గది
- 50 పడకల ఆసుపత్రికి మోక్షం కలిగేనా..?

నవతెలంగాణ-పాలకుర్తి





గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల వలయంలో చిక్కుకుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతశ్రేణి ఆసుపత్రిగా రూపాంతరం చెందినప్పటికి వైద్యులు, సిబ్బంది కొరత తప్పడంలేదు.గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మెరుగైన వైద్యం అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు నలుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉన్నారు. కాంట్రాక్టుగా ఒక వైద్యాధికారి పనిచేస్తుండగా, మరో వైద్యాధికారి స్టేషన్ ఘన్పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ పాలకుర్తికి డిప్యూటేషన్‌పై వచ్చి ప్రజలకు వైద్యసేవలు అందించకుండా రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నాడనే విమర్శలు ఉన్నాయి. ఆరుగురు స్టాఫ్‌నర్స్‌లకు ఐదుగురు మాత్రమే ఉన్నారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సులుగా ఇద్దరూ పనిచేస్తుండగా, డిప్యూటేషన్‌పై ముగ్గురు వెళ్లారు. హెడ్ నర్సు పోస్టుతో పాటు ఏపీఎంఓ పోస్టు ఖాళీగాఉంది. సూపర్వైజర్ పోస్టుల్లో మహిళా పోస్టులు రెండు ఖాళీగా ఉండగా, పురుషుల్లో ఒకరు డిప్యూటేషన్‌పై వెళ్లారు. 22 మంది మహిళ ఏఎన్ఎంలకు 16 మంది, పురుషుల్లో ఆరుగురు ఏఎన్ఎంలకు ముగ్గురు మాత్రమే ఉన్నారు. ల్యాబ్ టెక్నీషియన్‌తో పాటు ఎక్స్‌రే డిపార్ట్మెంట్ పోస్టు ఖాళీగా ఉంది.దీంతో పేదప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడంతో ఆర్థిక భారం పడుతుంది. ఎమ్మెన్వో, హెచ్ఎస్ఓ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నాయి. యూపీహెచ్సీగా ఉన్న పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు పాలకుర్తి ఉన్నతశ్రేణి ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సీహెచ్‌సీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీహెచ్‌సీ ఆసుపత్రిలో 15 మంది వైద్యాధికారులతో పాటు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా కేవలం ఐదుగురు వైద్యులను మాత్రమే అప్పటి ప్రభుత్వం కేటాయించి మిగతా సిబ్బందిని కేటాయించకుండా విస్మరించింది. ఐదుగురు వైద్యాధికారుల్లో ఒకరిద్దరూ సెలవుపై వెళ్ళిపోయారు. 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ ఉన్నత శ్రేణి ఆసుపత్రి సిబ్బంది మాత్రమే సేవలందిస్తున్నారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు ల్యాబ్ టెక్నీషియన్ ఒక్కరే పని చేస్తుండగా అదనంగా మరో ఆరు పీహెచ్సీలకు డిప్యూటేషన్ బాధ్యతలు నిర్వహించడం గమనార్హం. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శవ పంచనామాల కోసం మార్చురీ గదిని నియమించి అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించినప్పటికీ నేటికీ శవపంచనామాలకు నోచుకోలేదు. 50 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న పాలకుర్తి ఆసుపత్రి శిథిలావస్థకు చేరినప్పటికీ మరమ్మతుల పేరుతో లక్షల్లో డబ్బులు ఖర్చు చేస్తున్నారు తప్ప నూతన భవనానికి శ్రీకారం చుట్టకపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీసం త్రాగునీటి సౌకర్యం లేకపోవడం శోచనీయం. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ 50 పడకల ఆసుపత్రికి పరిమితం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. 50 పడకల ఆసుపత్రికి హంగులు ఆర్భాటాలతో శంకుస్థాపనలు చేశారు తప్ప నేటికీ అమలు కాకపోవడం హాస్యాస్పదం. ఆస్పత్రి ఆవరణలో పారిశుద్ధ్య లోపం కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆసుపత్రికి వచ్చే రోగులను పట్టించుకోవడం లేదు : విజయలక్ష్మి



కాలుకు గాయమై ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోయాము. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని ఆసుపత్రికి వస్తే వైద్యులతో పాటు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు పూర్తిస్థాయి వైద్యులు సిబ్బందిని ఏర్పాటు చేయాలి.

వైద్యం అందక ప్రజల ఇబ్బందులు : చిట్యాల సోమన్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు



యూపీహెచ్సీ, పీహెచ్సీలలో వైద్యులు సిబ్బంది సరిపడా లేకపోవడంతో ప్రభుత్వ వైద్యం నామమాత్రంగానే అందిస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అలాంటివేమీ అంటీ ముట్టనట్లుగా వ్యవహరించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. యూపీహెచ్సీగా ఉన్న ఆసుపత్రిని పీహెచ్‌సీగా మార్చినప్పటికీ వైద్యులను, సిబ్బందిని నియమించడంతో ప్రభుత్వం విఫలమైంది. పేరుకే 50 పడకల ఆసుపత్రి అని ప్రచారం చేస్తున్నారు తప్ప నేటికీ 50 పడకల ఆసుపత్రికి సంబంధించిన వైద్యులను సిబ్బందిని నియమించకపోవడం శోచనీయం. పూర్తిస్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తాం.

15 మంది డాక్టర్లకు ఐదుగురు మాత్రమే : డాక్టర్ లింగమూర్తి, ఆసుపత్రి సూపరింటెండెంట్

50 పడకల పీహెచ్‌సీ ఆసుపత్రిలో 15 మంది డాక్టర్లు పనిచేయాల్సి ఉండగా కేవలం ఐదుగురు మాత్రమే పనిచేస్తున్నారు. ఐదుగురిలో ఒకరు సెలవు పై ఎళ్ళిపోయారు. మరొకరు సెలవు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. సీహెచ్‌సీకి ఇద్దరు స్టాఫ్ నర్సులు మాత్రమే ఉన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది సరిపడా లేకపోవడంతో పేషెంట్ కేర్‌ల సేవలు తీసుకుంటున్నాం. ఆసుపత్రికి పూర్తిస్థాయి వైద్యులతో పాటు సిబ్బందిని నియమించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నాం. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటు తరహాలో అన్ని రంగులతో అభివృద్ధి చేస్తాం. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబులెన్స్ బహూకరించాం. ప్రభుత్వ వైద్యాధికారులు ప్రజలకు వైద్యం అందించేందుకు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. పాలకుర్తిలో మార్చురి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతాం. యూపీహెచ్సీ, సీహెచ్‌సీలను వేరువేరుగా పనిచేసే విధంగా చర్యలు చేపడతాం.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



- ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తేలు కుంటి మురళి

నవతెలంగాణ-బచ్చన్నపేట

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని బచ్చన్నపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తేలుకంటి మురళి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల క్లబ్ గౌరవాధ్యక్షులు వీర గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అక్రిడేషన్ కలిగి ఉండి సీనియార్టీ కలిగిన ప్రతి జర్నలిస్టుకు మండల కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇప్పించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న ఇంతవరకు ఇండ్ల స్థలాలు అందించలేదన్నారు.అదేవిధంగా ప్రతి జర్నలిస్టుకు హెల్త్‌కార్డులు ఆర్టీసీలో రాష్ట్ర మంతటా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గంట తిరుమలరెడ్డి, మేకల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి బిక్షపతి, సందెల బాల సిద్ధులు, రెడ్డిబోయన హరికుమార్, తేలుకంటి శ్రీనివాస్, మల్యాల బాల నర్సయ్య, పంబాల మల్లేశం, గర్నెపల్లి కరుణాకర్, సంతోష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికుని కుటుంబానికి చెక్ పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గిరగాని యాకయ్య గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి మృతి చెందడంతో ఆదివారం కల్లు గీత కార్పొరేషన్ ఆధ్వర్యంలో 25,000 చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశామని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి మృత్యువాత చెందిన కుటుంబాలకు, గాయాల పాలైన కుటుంబాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి అండగా ఉంటుందని తెలిపారు. మృతుడు యాకయ్య గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్లికట్టే విజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర, జిల్లా నాయకులు గిరగాని సమ్మయ్య గౌడ్, కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, తాళ్ల సోమనారాయణ గౌడ్, పుడిశెట్టి వెంకన్న గౌడ్, గిరగాని నరసయ్య గౌడ్‌లతో పాటు గ్రామ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, గౌడ కార్మికులు తాళ్ల పెల్లి కుమారస్వామి గౌడ్, గిరగాని సుధాకర్ గౌడ్, గిరగాని నాగన్న గౌడ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు వితరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని పల్లగుట్ట సెనర్జియా గ్రూపు చైర్మన్ బ్రదర్ జాన్ ఆధ్వర్యంలో పెండ్యాల మోహన్ సౌజన్యంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు వితరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, సారిక, సాయిరాం, విజయ్, కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.



నూతన సీఐని కలిసిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ముస్కు రాజును ఆదివారం బీజేపీ మండలాధ్యక్షులు సట్ల వెంకటరమణ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, మండల ఉపాధ్యక్షులు చట్ల రాజు, బూత్ అధ్యక్షులు కుమ్మం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాశం రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య అందించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల శ్రీనివాస్ రెడ్డి, కొండేటి వెంకట్ రెడ్డి, జనార్ధన్, మాజీ సర్పంచ్‌లు నక్క రామచంద్రు, కత్తుల శేఖర్ రెడ్డి, బాలయ్య, అంజయ్య, కార్యకర్తలు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-జనగామ



మల్టీజోన్-2లో పెండింగ్‌లో ఉన్న పంచాయతీ రాజ్ పాఠశాలల గెజిటెడ్ హెడ్ మాస్టర్ల పదోన్నతులు, బదిలీలు మార్చి 31లోగా పూర్తి చేయాలని నల్గొండ, ఖమ్మం,వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. జనగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్రఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లావిస్తృత కార్యవర్గ సమావేశానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడారు. ఎన్నికల హామీగా ఉన్న సీపీఎస్, కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలను ఇచ్చిందని వీటిని అమలు చేయడంలో చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలుచేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్లోఉన్న బిల్స్‌ను మంజూరు చేయాలని, డిఏలను పార్లమెంట్ ఎన్నికలకన్నా ముందే ప్రకటించాలన్నారు. నేడు ప్రభుత్వ విద్యారంగంలో అనేక యాజమాన్యాల పాఠశాలలు ఉన్నాయని ఈ అన్ని రకాల పాఠశాలలు అనేక సమస్యలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తన ఫాసిస్టు విధానాలతో విద్యను కాషాయీకరణం చేసే కుట్రను ప్రజాతంత్ర శక్తులు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం, స్కావెంజర్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి హేమలత, జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, కందుల శ్రీనివాస్,జ్యోతి శ్రీహరి, గూడెల్లి కృష్ణ, తోట వెంకటేశ్వర్లు, యాదవరెడ్డి, జిల్లాలోని 12 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఒకేషనల్ కాంట్రాక్ట్ అధ్యాపకుల వినతి

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో 411 మంది ఒకేషనల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఒకేషనల్ కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డిని ఒకేషనల్ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు మరిపెల్ల రవి ప్రసాద్, కదిర రవీందర్‌లు కలిసి తమ సమస్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్ కాకుండా మిగిలి పోయిన 411 కాంట్రాక్ట్ అధ్యాపకులను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రెగ్యులర్ అయ్యేలా చూడాలని టీచర్ ఎంఎల్‌సీ నర్సిరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, కార్యదర్శి బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలు పేదలకు అందేనా..?

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో భాగంగా అట్టడుగు వర్గాల ప్రజలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రాయితీ అందిస్తామని ప్రకటన చేసింది. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే ఏ సంక్షేమ పథకానికైనా కుటుంబానికి రేషన్‌కార్డు ఉంటేనే అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఫిబ్రవరి చివరిలో గృహ వినియోగదారులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం ముందుగా తెలిపినట్లుగా రేషన్ కార్డు లేని వారికి సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం అందని ద్రాక్షగా మారే విధంగా ఉంది. గతంలో పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. ఈ మధ్యకాలంలో వివాహమై విడిగా ఉంటున్న కుటుంబాలు దాదాపు 20 నుంచి 25 శాతం వరకు ఉంటాయి. వీరిలో కోడలు పేరు రేషన్ కార్డులో లేకపోగా పిల్లల పేర్లు కూడా నమోదు గాని పరిస్థితి. వివాహమై అత్తగారింటికి వచ్చిన కోడలుకు తల్లిగారింటి వద్ద రేషన్ కార్డులో పేరు తొలగించగా అత్తగారింటిలో కొత్త రేషన్ కార్డు రాక తల్లితోపాటు పిల్లల పేర్లు కూడా నమోదు కాలేని పరిస్థితి కొనసాగుతుంది.

కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ముందుగా రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ అందించి తర్వాత సంక్షేమ పథకాలు ప్రారంభించినట్లయితే అందరికీ న్యాయం జరిగేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. త్వరలో ప్రభుత్వం ప్రారంభించబోతున్న సబ్సిడీ గ్యాస్ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ అవకాశం కల్పించాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

పెరుమాండ్ల వెంకటేశ్వర్లుకు ఎంపీ టికెట్ కేటాయించాలి : శ్రీరాముల పైడి

నవతెలంగాణ-జఫర్‌గడ్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ టికెట్ తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు టికెట్ కేటాయించాలని తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి శ్రీరాముల పైడి డిమాండ్ చేశారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో ఆదివారం తెలంగాణ మాల పోరాట సమితి కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు దండ్రే అనిల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ మాల పోరాట సమితి (టిఎంపిఎస్) రాష్ట్ర కార్యదర్శి శ్రీరాముల పైడి మాట్లాడుతూ టిఎంపిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు బీజేపీలో గత 3 సంవత్సరాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చేసి,తరువాత పార్టీలో ఎలాంటి పదవి రాకున్నా 9సంవత్సరాల నుండి స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జిగా పని చేస్తున్నారు. 2018లో అధిష్టానం ఆదేశాలమేరకు స్టేషన్‌ఘనపూర్ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయినప్పటికి నియోజకవర్గంలో నిర్విరామంగాపార్టీ ప్రజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 2023లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం రాలేదు. బీజేపీ పార్టీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లుకు వరంగల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి శ్రీరాముల పైడి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, రమేష్ జిల్లా నాయకులు పవన్, అనిల్ పాల్గొన్నారు.

రాజకీయాలకు మెపా అమ్ముడుపోదు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర స్థాయిలో అనేక సంవత్సరాలనుండి ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తుందని మెపా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్ తెలిపారు. కేసముద్రం డివిజన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెపా పేరును కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అలాంటి జాతి ద్రోహులను ముదిరాజ్ బిడ్డలు తరిమికొట్టాలని దుండి అశోక్ పిలుపు నిచ్చారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి స్వప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. మెపా ఏనాడూ రాజకీయ నాయకులు, లేదా పార్టీలకు అమ్ముడు పోదన్నారు. డివిజన్ అధ్యక్షులు సింగని మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్‌లో మెపాని బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు, మండల నాయకులు నారా బోయిన రమేష్, కొండా సురేష్, గుంద్రపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సీనియర్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ-గూడూరు



గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సూరయ్య గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆదివారం ఉదయం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మధిర గ్రామంలో మృతి చెందారు. సూరయ్య మృతి పట్ల తహసీల్దార్ శ్వేత, కార్యాలయం సిబ్బంది డిప్యూటీ తహసీల్దార్ కోమల పూల మాలలు వేసి నివాళులర్పించారు. దహన సంస్కారాలకు వారి కుటుంబ సభ్యులకు 20,000 రూపాయలు అందచేశారు. ఈ సందర్భనలో ఆర్ఐ మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీలో రాంబాబు నాయక్‌కు చోటు



గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామపంచాయతీ తోటదస్రు తండాకు చెందిన బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయక్‌కు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించారు. పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా రాంబాబు నాయక్‌ను నియమించారు. ఈసందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పినటువంటి బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, మాజీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావులకు ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలుగా నాగమణి

నవతెలంగాణ-గార్ల



బీజేపీ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలుగా మండలానికి చెందిన గుండెబోయిన నాగమణిని నియమించినట్లు నాగమణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని నాగమణికి అందజేశారు.కాగాజిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలుగా ఎంపికైన నాగమణి మండలంలోని సీతంపేట ఎంపీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తనపై నమ్మకంతో జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలుగా ఎంపిక చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు నాగమణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మురళి, మండలాధ్యక్షులు జస్వంత్ రాకూర్, శ్రీను, వీర్యా తదితరులు పాల్గొన్నారు.

ట్రాస్మా జిల్లా స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ట్రాస్మా జిల్లా స్థాయి క్రీడల పోటీలు మండలంలోని అభ్యాస్ హై స్కూల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూర్ సీఐ సంజీవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు తాళ్లపల్లి రమేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర కార్యదర్శి జిఎన్‌రెడ్డి, జిల్లా సెక్రెటరీ ఏకాంతం, చీఫ్ అడ్వైజర్ శంబా రెడ్డి, జిల్లా అడ్వైజర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు ప్రతీ ఒక్కరు చేపట్టాలి

- మాజీ సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి అనాథ పిల్లలకు తోడుగా ఉండాలని వెల్లికట్టే మాజీ సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్ అన్నారు. ఆదివారం మండలంలోని వెల్లి కట్టే శివారులోని స్నేహనివాస్ అనాథ శరణాలయంలో ఘనంగా పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలకు సేవ చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ప్రతి ఒక్కరు ఏదో వేడుకతో సాయం చేసే విధంగా చూడాలని కోరారు. వారి పెళ్లి రోజు వేడుకలకు అనాథ పిల్లలకు 50 కేజీల బియ్యాం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ధీకొండ యాకన్న తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆదివారం మరిపెడ పురపాలక సంఘం కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య హెల్త్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఇతర కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా కార్మిక సంక్షేమ బోర్డు నిధుల నుండి బిల్డింగ్ రంగం కార్మికులకు 54 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, కోఆర్డినేటర్ ఉపేందర్, డాక్టర్లు ఓరుగంటి రూప, వైద్య సిబ్బంది శిరీష, స్వప్న, బాసు మంగీలాల్, మహేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వలస కార్మిక సంఘం నాయకులు బొడ్డు వెంకన్న, మండల సహాయ కార్యదర్శి దేవరశెట్టి కృష్ణ, నాయకులు లింగన్న, బిక్షం, కావుండ్ల వెంకన్న, బెల్లం పాపయ్య, జిన్న నాగయ్య, జినక రామ్మూర్తి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



శుభకరణ్‌సింగ్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్

నవతెలంగాణ-మరిపెడ

ఎస్ఎంఎస్‌పి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ నడిబొడ్డున ఆందోళన చేస్తున్న యువ రైతు శుభకరణ్‌సింగ్‌ను పోలీసులు కాల్చి చంపడం సిగ్గుచేటని, పోరాటాల్లో మృతి చెందిన రైతు కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో రైతు సంఘం సభ్యత నమోదు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కందాల రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో రైతాంగం చేస్తున్న పోరాటానికి మద్దతుగా రైతులు నిలవాలని పిలుపునిచ్చారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని లక్కింపురి కేసులో మంత్రి కొడుకు పై నేటికీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. దోషులను కఠినగా శిక్ష విధించాలన్నారు. అలాగే పంజాబ్, హర్యానా రైతులపై చేసిన కాల్పుల్లో చనిపోయిన పంజాబ్ 23 సంవత్సరాల యువకుడు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బోడపట్ల మహేష్, గుండగాని వెంకటేశ, బోడపట్ల రాములు, గడ్డం రేణు రాములు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి 50 వేల 116 విరాళం

- ఆలయ పూజారి వెలుకూచి వెంకటేశ్వర శర్మ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 50 వేల 116 రూపాయలను కీర్తిశేషులు మద్దిఉప్పలయ్య గౌరమ్మ జ్ఞాపకార్థంగా మద్ది బుజ్జమ్మ వెంకటేశ్వర్లు విరాళంగా అందించినట్లు రామలింగేశ్వర స్వామి ఆలయ పూజారి వెలుకూచి వెంకటేశ్వర శర్మ, వేద పండితుడు మెలకుచి చంద్రప్రకాష్ శర్మ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి విరాళంగా మద్ది బుజ్జమ్మ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి విరాళంగా 50, 116అందించడం పట్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ ఆలయ అభివృద్ధి కోసం ఎవరైనా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని ఆలయ పూజారి తెలిపారు. ఈఆలయాలోకి వచ్చిన భక్తులు మొక్కుకున్న కోరికలు వెంటనే నెరవేరుతాయని అనేకమంది వచ్చి మొక్కిన మొక్కులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇలాంటి దేవాలయాల అభివృద్ధి కోసం దాతలుగా ముందుకు రావాలని కోరారు.

నాయి బ్రాహ్మణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామంలో నాయి బ్రాహ్మణ సేవాసంఘం మాజీ మండలాధ్యక్షులు నిమ్మకంటి సోమయ్య మృతి చెందాడని ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం, మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్ కోరారు. ఆదివారం మృతి చెందిన నిమ్మకంటి సోమయ్య మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయి బ్రాహ్మణ కుటుంబంలో పేదరికంతో ఉంటూ కొన్ని ఏళ్ల నుండి ఎంతోమందికి సేవ చేశారని తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తి మృతి చెందడం బాధాకరమన్నారు. మృతిచెందిన కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కుటుంబాన్ని ఆదుకున్నందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎలకంటి గణేష్, దడగల చంద్రయ్య, కుమ్మరికుంట్ల ఉప్పలయ్య, నాగవెల్లి రవి, పరమేష్,వెలకంటి వెంకన్న, వెలకంటి శ్రీను, కుమ్మరికుంట్ల సోమయ్య, కుమ్మరికుంట్ల రవి, మస్యాపురి రమేష్, ఎడ్ల రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



అస్తవ్యస్తంగా గ్రామ పంచాయతీ పరిపాలన..!?

- అధికారుల మధ్య లోపిస్తున్న సమన్వయం..?

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో అధికారుల సమన్వయ లోపంతో గ్రామపంచాయతీ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. జనవరి వరకు సర్పంచుల పరిపాలనలో పంచాయతీలు కొనసాగుగా ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పరిపాలనలోకి గ్రామపంచాయతీలు పాలన ప్రారంభమైంది. ఇప్పటికి చాలా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు గ్రామాలకు రావటం లేదని పంచాయతీ కార్యదర్శుల ద్వారా తెలుస్తుంది. మిషన్ భగీరథ త్రాగునీరు అందటం లేదని ఆయా గ్రామాల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఒకవేళ ఆ గ్రామంలో మిషన్ భగీరథ నీరు ఉన్న పైపుల లీకేజీతో అస్తవ్యస్తంగా ఉన్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 44 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో 22 గిరిజన తండాలో గ్రామపంచాయతీల పాలన వ్యవస్థ స్తంభించిపోతుంది. చింతలగడ్డ తండ గ్రామపంచాయతీలో నల్లాలు రావటం లేదని రూప్ సింగ్ పండగ చెందిన తండవాసులు తెలిపారు. బోరు వేసిన ఆ భూమి గల రైతు నీళ్లను వ్యవసాయానికి వాడుకుంటున్నారని బానోతు కాంతి, గుగులోతు కమ్లిలు తెలిపారు. ఎండాకాలంలో తాగునీరు సక్రమంగా ఇబ్బంది పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. భూక్య తండ గ్రామపంచాయతీ సైడ్ కాలువలో కూడిక పూడిపోయి మెయిన్ రోడ్డు బురదమయంగా మారిందని తండావాసులు తెలిపారు. ఏండ్లు గాడుస్తున్న పూడిక తీసే నాథుడు లేరని ఆ తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వీరారం గ్రామంలో మిషన్ భగీరథ పైపులైను పగిలిపోయి 20 రోజులు అవుతున్న ఎవరు పట్టించుకోవటం లేదని బొత్తల తండా వాసులు ఆరోపించారు. వెంకట్య నా



యక్ తండ గ్రామం పంచాయతీలోనల్ల లీకేజీతో మంచినీళ్ల పైపులు కలుషితం అవుతున్నాయని గిరిజనులు వాపోయారు. ఈ గ్రామానికి కేటాయించిన పంచాయతీ కార్యదర్శి సక్రమంగా డ్యూటీకి రావడం లేదని తండావాసులు ఆరోపించారు. గ్రామపంచాయతీలో ఉన్న ఫర్నిచర్‌కు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇక్కడ కేటాయించిన ప్రత్యేక అధికారికి గ్రామానికి రావడం లేదని తండావాసులు అంటున్నారు. ఇక్కడ పరిస్థితులు ఆగమ్య గోచారంగా ఉన్నాయని పేర్కొన్నారు.చింతలగడ్డతండ, వెంకంపాడు, తాళ్ల ఉకల్, దారావత్ తండా, గుర్రపు తండా, ఎడ్జెర్ల, తదితర గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైను లీకేజీలు అవుతున్నా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక అధికారుల మధ్య సమన్వయం లేక పనులు పరిష్కారం కావడం లేదని అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక అధికారుల మధ్య సమన్వయం లోపాన్ని సవరించాలని, తండాల్లో సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

తాగునీరు కొరత తీర్చాలి : బానోతు కాంతి (రూప్ సింగ్ తండా)



చింతల గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో రూప్‌సింగ్ తండాలో గత 30 రోజులుగా తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆ తండకు చెందిన వృద్ధులు బానోత్ కాంతి, గుగులోతు కమిలిలు తెలిపారు. రాము చిలకలులో మంచినీళ్ళ బోరువేశారు కానీ దానిని రైతు వ్యవసాయానికి వాడుకుంటున్నారని తెలిపారు. అధికారులు ఎవరు కనిపించడం లేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ స్పందించి మాకు నీళ్ల ఇప్పించాలని వారు కోరారు.

మిషన్ భగీరథ నిర్లక్ష్యం : బిక్ నాయక్ (బొత్తలతండా)



మండలంలోని విరారం గ్రామపంచాయతీ పరిధిలో బొత్తల తండాలో గత 16 రోజులుగా పైపులైను పగిలి వృథాగా నీరు పోయి రోడ్లన్నీ బురదమయంగా మారాయని ఆ తండ వాసులు తెలిపారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా మిషన్ భగీరథ వర్కర్లు స్పందించలేదని బిక్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి నిర్లక్ష్యంతో తాగునీరు కలుషితం అవ్వడమే కాకుండా రోడ్లన్నీ బురద మడుగుల మారాయని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు బాగు చేయాలని కోరుతున్నారు.

పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి

- ప్రజలపై దాడులు, పోలీసుల కూబింగ్ నిలిపివేయాలి
- కొమరయ్యను వెంటనే కోర్టులో హాజరు పరచాలి
- పౌర హక్కుల సంఘం నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

ఖమ్మం జిల్లా రఘు నాథపాలెం మండలం కోయచెలక (ఖమ్మం- ఇల్లందు రహదారి) సమీపంలో ఈ నెల 14న ఎన్డీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకులు గోపి, తదితరుల అరెస్ట్ తర్వాత పూసపల్లి కుట్ర కేసును ఈ నెల 17న ఇల్లందు పోలీసులు నమోదు చేయటమే కాకుండా బయ్యారం అటవీ ప్రాంత గ్రామాలైన మిర్యాలపెంట, టేకులగూడెం, నారాయణపురం, రాంచంద్రాపురం పరిసర గ్రామాలు,అడవి ప్రాంతాల్లోని ఎన్డీ కార్యకర్తలు, సానుభూతిపరులు, రైతు-కూలీలపై దాడులను, పోలీసు సాయుధ బలగాలు మోహరించటం, వందలాది మంది సాయుధ పోలీసులు తుపాకులతో ప్రజలను బెదిరించటం హేయమైన చర్యగా, నిరంకుశ ఫాసిస్టు నిర్బంధ కాండగా పౌరహక్కుల సంఘం పేర్కొంది.ఆదివారం మండల పరిధిలోని నారాయణపురం, రాంచంద్రాపురం, టేకులగూడెం, బోటితండ, మిర్యాలపెంట,ఇసుమెది తదితర గ్రామాల్లోని ప్రజలను పౌరహక్కుల సంఘం (సిఎల్‌సి) ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటి బృందం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవి నేతృత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఉపేందర్ రావు, ఆర్.పావెల్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధులుగా, ప్రజాసంఘాల నాయకులుగా ప్రజల కోసం శ్రమిస్తున్న మాజీ జెడ్పీటీసీలు, సర్పంచులు ప్రజానాయకులు, ప్రజా సంఘాల నాయకులను టార్గెట్ చేస్తూ పోలీసులు, ప్రభుత్వం, నిర్బంధాన్ని



అమలు చేసే దానిలో బాగంగానే పూసపల్లి కుట్ర కేసును ప్రభుత్వం నమోదు చేసిందని తెలిపారు. ఎన్డీ రాష్ట్ర కార్యదర్శి అశోక్‌ను నిరాయుధుడిగా ఖమ్మం సమీపంలో పోలీసులు నిర్బంధించి, అశోక్‌తో పాటు గోపి తదితరులపై పూసపల్లి కుట్ర కేసు బనాయించి, ఆయుధాలు,పేలుడు పదార్థాలు, కత్తులు, తూటాలు, సాహిత్యం దొరికినట్లు అరెస్టులో చూపించటం అత్యంత పాశవిక చర్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 16న టేకులగూడెం గ్రామ రైతు కల్తి విష్ణురావు, భార్య మణెమ్మ, ఇర్ప సంపత్‌ల ఇండ్లపై 40 మంది సాయుధ పోలీసులు దాడి చేసి, నిర్బందించి చిత్రహింసలకు గురిచేశారని, కనిస సమాచారం లేకుండా ఇంట్లోకి పోలీసులు జొరబడి సోదాలు చేస్తూ ఇంట్లోని సామాన్లు, వస్తువులు ధ్వంసం చేశారని తెలిపారు. ఈ నెల16న రామచంద్రాపురం, నారాయణపురం గ్రామాల్లోని తొగరు కొమరయ్య, జవ్వాజి బాలయ్య ఇండ్లపై పోలీసులు దాడిచేసి ఎన్డీ దళాల అడ్రస్ కావాలని, తూపాకులు పట్టించాలని ఓత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని, ఇండ్లలో సూమారు 40మంది సాయుధ పోలీసులు సోదాలు చేస్తూ వస్తువులను ధ్వంసం చేశారని తెలిపారు. మిర్యాలపెంట గ్రామ పంచాయతీ పరిధిలోని బోటితండాలో నివాసం ఉంటున్న ఏఐకేఎంఎస్ నాయకులు సంగపొంగు ముత్తయ్య, ఏ.పుల్లన్న ఇంటి పైఈ నెల 16న సాయంత్రం పోలీసులు ఆకస్మికంగా దాడులకు పాల్పడ్డారని పుల్లన్న భార్య జయ పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ బృందం వద్ద మొరపెట్టుకుందని పేర్కొన్నారు. 2019 నుండి పుల్లన్న జనజీవన స్రవంతిలో కలసి సాధారణ జీవితం గడుపుతున్నాడనో,ప్రజాసంఘాల్లో పని చేసుకొంటున్న ఆయనపై నిర్బంధం ప్రయోగించి, చిత్రహింసలకు గురిచేయడం తమను ఆందోళనకు గురిచేస్తుందని సంగపొంగు జయ కన్నీటి పర్యంతమయ్యారని తెలిపారు. ఇలా గత పది రోజులుగా మండలంలోని అటవీ గ్రామాల గిరిజన ప్రజలు, మాజీ సర్పంచ్ సనప పొమ్మయ్య తదితరులు తమ జీవన హక్కులను, ప్రజాస్వామిక హక్కులను కోల్పోతూ బిక్కుబిక్కుమంటూ తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పౌరహక్కుల సంఘం పలు నిర్ధారణలు చేసిందని తెలిపారు. బృందం పరిశీలించి చేసిన నిర్ధారణలను పత్రికలకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.విప్లవ కుమార్, సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, కోశాధికారి ఉదయ రాఘవేంద్రరావు,జిల్లా నాయకులు కె.ఉమామహేశ్వరరావు, భార్గవ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం

- బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరు సుధాకర్

నవతెలంగాణ-తొర్రూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హర్షిస్తూ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ శ్రీపాదరావు అజాతశత్రువుగా రాజకీయాలకు వన్నెతెచ్చాడని, రాజకీయాలు ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని కొనియాడారు. మార్చి 2న ఆయన జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని తెలిపారు.1983నుంచి మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశాడని, ఉమ్మ



డి రాష్ట్రంలో స్పీకర్‌గా పనిచేసి పదవికి వన్నెతెచ్చాడని పేర్కొన్నారు. ఆ మహానుభావుని జయంతిని అధికారికంగా నిర్వహించడం కారణమని, దానికి చొరవ చూపిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు అర్కం వేణుగోపాల్, తోట నీలిమలకు కృతజ్ఞతలు తెలిపారు. దాంతోపాటు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడడం శుభ పరిణామమని, వివిధ ఆలయాల్లోని అర్చకులకు ధూప, దీప, నైవేద్యం పథకం కింద వేతనాలు మంజూరు చేయడం స్వాగతించదగిందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు.

దేవాలయ భూములను పరిరక్షించాలని, వాటికి హద్దులు నిర్ణయించాలని కోరారు. ఇనాం భూములను అర్చకుల పేర పట్టాలు ఇప్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు, ప్రతినిధులు ఏడు నూతుల సుధీర్, అలహరి శ్యాం సుందర్, వెన్నప్ప మోహన్ శర్మ, కృష్ణ, అడ్లూరి రాంబాబు, గోవర్ధనం రాము తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కవిత కృషితోనే తండాల అభివృద్ధి

- లూనావత్ తండ మాజీ సర్పంచ్ వీరమల్లు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత కృషితో తండా పంచాయతీల రోడ్ల అభివృద్ధి జరిగిందని లూనావత్ తండ మాజీ సర్పంచ్ వీరమల్లు అన్నారు. ఆదివారం లూనావత్ తండాలో ఎంపీ నిధులతో మంజూరైన 10 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండాకు 10 లక్షల రూపాయల సీసీ రోడ్లు, 6 లక్షల రూపాయల ఐమాక్స్, సోలార్ లైట్లు మంజూరు చేసిన ఎంపీ మాలోత్ కవిత, సహకరించిన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరోజ లింగయ్య, లునావత్ రాములు, బాణోతు శం



కర్, లునావాత్ వీరన్న, బానోతు వీరేందర్, లునావత్ పంతుల, లూనావతి వీలేందర్, లూనావత్ హటి నాయక్, భిక్షం, లాక్పతి, బద్రు, బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో జిల్లెల్ల ఉప్పలమ్మ మృతి చెందగా ఆ కుటుంబాన్ని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఆదివారం మృతురాలు ఉప్పలమ్మ మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మృతి చెందిన కుటుంబం కాంగ్రెస్ పార్టీకి కొన్ని ఏళ్ల నుండి సేవ చేశారని, పార్టీ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించి ప్రతి ఎన్నికల గెలుపు కోసం ఆ కుటుంబం కృషి చేసిందన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్, మాజీ ఎంపీటీసీ గూగులోతు నరేష్, ప్రవీణ్, పెరుమాండ్ల శంకర్, లింగమూర్తి, వెంకన్న, యాకన్న, బండపల్లి క్రిష్ణ, వర్రే అశోక్, జెల్ల సోమయ్య, పిట్టల మురళి, దర్శనం ప్రశాంత్, ఆసోద భీమయ్య, క్రాంతి కుమార్, మల్లికార్జున్, సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన మాట తప్పని కాంగ్రెస్ సర్కార్

- కాంగ్రెస్ నాయకులు జిల్లెల దయాకర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



త్వరలోనే ఇంటి గ్యాస్ భారం తగ్గనుందని, ప్రతీ ఇంటికి ఉచితంగా 200 యూనిట్లు కరెంటు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు జిల్లాల దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం, ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిందన్నారు.

మరో రెండు పథకాలు 27న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రారంభం కానున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. మేడారం సమ్మక్క, సారక్క జాతరకు మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించి వారి గుండెల్లో సంతోషాన్ని నింపిన రేవంత్ రెడ్డి నేడు వారి ఇంటిలో వెలుగులు నింపే పథకాలు ప్రారంభించబోతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదవాడిపై అధిక భారాన్ని వేశాయన్నారు. ఇది ప్రజా పాలన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రజల బాగోగులు తెలుసుకొని ప్రజల ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రజా పథకాలు అమలు చేస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమని దయాకర్ రెడ్డి తెలిపారు.

గీత కార్మికుడు పులి సంతోష్‌కు ఆర్థిక సాయం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాసింపల్లిలో గీత కార్మికుడు పులి సంతోష్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం తాడిచెట్టు పైనుండి కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా ఆదివారం గౌడ సంఘం జేఏసీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5016 ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందిం చాలని, గాయపడ్డ గీత కార్మికులకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బుర్ర కుమారస్వామి గౌడ్, జయశంకర్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ పులి వేణుగోపాల్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ కో కన్వీనర్ నాగపురి సమ్మయ్య గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల యూత్ నాయకులు మరియు బీఆర్ఎస్ యూత్ అర్బన్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.



టబ్ నీటిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ప్రమాదవశాత్తు టబ్ నీటిలో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మం డలంలోని బద్దంపల్లె గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై మాధవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బద్దంపల్లె గ్రామానికి చెందిన సామల ప్రశాంత్ (25) కొంతకాలంగా కండరాల బలహీనతతో బాధపడుతన్నాడు. అతని కాళ్ళు, చేతులు సరిగా పనిచేయకపోవడంతో నడవలేని స్థితిలో ఉండేవాడు. ఈక్రమంలో నల్లా నీటిని పట్టడానికి టబ్ దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తు టబ్ లోని నీటిలో పడి ఊపిరాడక మృతిచెందాడు. మృతుడి తల్లి సామల వనమాల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

- ఎస్సై గట్ల సుధాకర్

నవతెలంగాణ-టేకుమట్ల



మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం తప్పదని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని రామకృష్టాపూర్ టి గ్రామ శివారులో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. వాహన పత్రాలు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. వాహన దా రులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన కాగితాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఉపయోగించాలని, ప్రయాణ సమయాలలో మద్యం సేవించకూడదని, ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముంబైలో జరుగుతున్న ఆదివాసీ యువజన సమ్మేళనానికి వాజేడు మండల వాసి

నవతెలంగాణ-వాజేడు



అఖిల భారత ప్రజాతంతా యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) అధ్వర్యంలో ఈనెల 25 నుండి ముంబైలో ఆదివాసీ అఖిల భారత సమ్మేళనం జరుగు తోంది. రాష్ట్రవ్యాప్తంగా 6గురు ఆదివాసీ ప్రతినిధులు ఎంపిక కాగా ములుగు జిల్లా వాజేడు మండలం ఘణపురం గ్రామానికి చెందిన పూనెం కృష్ణబాబు ఎంపికయ్యాడు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలనుండి ఆదివాసీ ప్రతినిధులు ఆదివాసీ యువత ఎదుర్కొనే సమస్యలు, ఆదివాసీ స్థితిగతులు, నిరుద్యోగం, హక్కులు చట్టాలు వాటి అమలు, ఆదివాసీ సంస్కృతిపై జరుగుతున్న దాడులపై చర్చించి, రానున్న కాలంలో పోరాటం చేయటానికి కార్యక్రమం రూపొందించటం జరుగుతుందని, ఈ సమ్మేళనానికి వెళ్ళటానికి ప్రతినిధిగా ఎంపిక చేయడం సంతోషం గా ఉందని కృష్ణబాబు తెలిపారు..



రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో 'శ్రీ నారాయణ' ప్రతిభ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ చాటి బహుమతులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ ఆదివారం తెలిపారు. పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థి మన్విత్ చందర్, 7వ తరగతి విద్యార్థిని యోగశ్రీ అబాకస్, విజువలైజేషన్‌లో మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. ఇద్దరు విద్యార్థులను కరస్పాండెంట్ ఎ భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి, డైరెక్టర్ ఎన్ రవి, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ స్పీకర్‌కు అరుదైన గౌరవం

- అధికారికంగా శ్రీపాదరావు జయంతి
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-భూపాలపల్లి



మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు అరుదైన గౌరవం దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 2న ఆయన జయంతిని పురస్కరించుకుని స్టేట్ ఫంక్షన్‌గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్‌గా పని చేశారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎల్ఎంబి బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాదరావును బుచ్చి పంతులు అని పిలిచేవారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రిగా వ్యవహరిసున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అరుదైన గుర్తింపునిచ్చినట్లైంది. దీంతో మంథని నియోజకవర్గ తోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

- ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం
- 6 గ్యారంటీలను అమలు చేస్తాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



పట్టణాలకు దీటుగా నియోజకవర్గంలోని పల్లెలన్నింటిని అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తామని, ఆరు గారంటీలు తూచా తప్పకుండా అమలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, పంబాపూర్, దీక్షకుంట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, రాంపూర్, కమలాపూర్, కొంపల్లి, గొర్లవీడు, వజినేపల్లి గ్రామాలల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 2023-24కు గాను రూ.1.65 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆజంనగర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో మగ్ర శిక్షా నిధుల ద్వారా 2023-24కు గాను రూ.13.5 లక్షలతో నిర్మిం చనున్న సైన్స్ ల్యాబ్‌కు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు విద్యుత్ సౌకర్యం, రూ.500కే వంట గ్యాస్ అమలుకు త్వర లోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఇండ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలిస్తామని వెల్లడించారు. అన్నిగ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, గత పాలకుల కంటే భిన్నంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. అనంతరం కొంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు పలువురికి కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, నాయకులు అంబాల శ్రీనివాస్, తొట్ల సంపత్, రంజిత్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

మిర్చి తోటలను విదేశీ ప్రతినిధుల సందర్శన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని రంగాపురం గ్రామంలోని మిర్చి తోటలను ఆదివారం యుఎస్ఏ లోని మెకర్మిక్ కంపెనీ ముఖ్య ప్రతినిధి ఎలీస్ బెల్స్,మాత్యుస్ జాకబ్.. మార్కెటింగ్ అసోసియేషన్ మేనేజర్ సతీష్, ఐటిసి క్రాఫ్ డెవలప్ మెంట్ టీం మేనేజర్ అమరెందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించారు. మొదటగా రంగాపురం గ్రామ రైతులు వారికి ఘన స్వాగతం పలికారు. ఐటిసి సెంటర్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు షీల్డ్, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మిర్చి తోటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేండ్లుగా మిర్చి ఎగుమతి లేదన్నారు.

ఈ మధ్య కాలంలో మిర్చి తోటల ఆకులపై ఎరుపు, నలుపు పురుగులు తిరుగుతుంటే ఎర్రనల్లి సోకిందని రైతులు అపోహ పడి ఎక్కువ మోతాదులో మందులు పిచికారి చేశారని అన్నారు. అది ఎర్ర నల్లి కాదని మగజాతి నల్ల తామర పురుగని రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో కనుగొన్నట్లు వివరించారు. ఒక కీటకనాశినికి మందు కనుగొనాలంటే సుమారు మూడు సంవత్సరాలు పడుతుందని చాలా మంది రైతులు మొక్క చిన్న దశ నుండి ఎక్కువ మోతాదు కలిగిన పురుగు మందులు వాడటం ద్వారా వాటికే తట్టుకొని నిలుస్తున్నాయని అన్నారు. మొక్కలు ఎదిగిన తరువాత తక్కువ మోతాదు మందులు వాడినా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. మొక్కకు చిన్న దశ నుండి తక్కువ మోతాదు కలిగిన మందులు పిచికారి చేయాలని సూచించారు. ప్రపంచానికి 70శాతం మిర్చి అందించేది భారతదేశమన్నారు.వ్యవసాయ క్షేత్రం వద్ద రైతులు మందులు వాడిన తరువాత కాలువల్లో పడేయడం ద్వారా నీళ్ల కలుషితమవుతున్నాయని తెలిపారు. ఫెస్టిసైడ్ లెవల్స్ ఎక్కువగా పెరగడం ద్వారా వాతావరణం కాలుష్యమవుతుందని అన్నారు. తద్వారా రానున్న రోజుల్లో మానవ మనుగడ కష్టమవుతుందన్నారు. రైతులు పోలునేని రాజేశ్వర్‌రావు, భగీరథ రజేశ్వర్‌రావు, విజేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



మేడారం జాతరలో తగ్గని సందర్శకులు

నవతెలంగాణ- ములుగు/తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈనెల 21 నుంచి 24 శనివారం వరకు జరిగిన మహా జాతర అనంతరం కూడా భక్తులు కొనసాగుతానే ఉన్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా బందోబస్తు కొనసాగిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడంతో సందర్శకులు ఇబ్బందులు పడ్డారు. ప్రైవేటు వాహనాలలో ప్రజల రాకతో కొత్తూరు, ఊరట్టం,చిలకలగుట్ట ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి. తాడ్వాయి నుంచి మేడారం, పస్రా- మేడారం మీదుగా వాహనాలలో భారిగా తరలి వచ్చారు.

మేడారం మహా జాతరలో ఉద్యోగుల పనితీరు అభినందనీయం

- పంచాయతీరాజ్ స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ -ములుగు/తాడ్వాయి





మేడారం మహా జాతర విజయవంతం చేయడంలో ఉద్యోగుల పనితీరు అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ- శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఆదివారం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాత రలో విధులు నిర్వర్తించిన అధికారులను మేడారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ఘనంగా సన్మానిం చారు. ఏటూర్‌నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్ డీఎస్పీ రవీందర్‌ను శాలువాలు కప్పి, మెమెంటో అందించి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఇతర జిల్లాల ఉద్యోగులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సందర్శకు లకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ కుండా అహర్నిశలు కష్టపడ్డ 20 శాఖలకు చెందిన అధికారుల పనితీరు అభినందనీయం అన్నారు. జాతర లో ఉద్యోగులు తమ అనుభవాన్ని ఒక లేఖ రూపంలో అందించాలని, వచ్చే జాతరలో మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి సూచనలు సలహాలు పాటిస్తామని అన్నారు. వచ్చే జాతరలో శాశ్వత అభివృద్ధి పనులతో సందర్శకు లకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామన్నారు. జాతర ముగిసిన అనంతరం కుడా సందర్శకుల రద్దీ కొనసాగుతుందని, పారిశుద్ధ్య పనులు మేడారం పరిసర ప్రాంతాల్లో నిరంతరం జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులు మంత్రి సీతక్కను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి అల్లెం అప్పయ్య, పంచాయతీ అధికారి వెంకయ్య, దేవాదాయశాఖ అధికారి రాజేందర్, స్థానిక రెవెన్యూ అధికారి తోట రవీందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీపై బీట్ అధికారి ఫిర్యాదు...

- చర్యలు తీసుకునే వరకు విధులు బహిష్కరిస్తాం
- ములుగు జిల్లా జూనియర్ అటవీ అధికారుల సంఘం

నవతెలంగాణ - ములుగు

మేడారం జాతరలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ కుటుంబం పై ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం చేసిన భౌతిక దాడిని ములుగు జిల్లా అటవీ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంఘం, ఎటూర్ నాగారం యూనిట్ సభ్యులు, బాధిత ఫారెస్ట్ బీట్ అధికారి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. మేడారం జాతరలో భార్యతో కలిసి సమ్మక్క -సారలమ్మ దర్శనానికి మొక్కులు చెల్లించుకొని డ్యూటీకి హాజరు కావాలని యూనిఫామ్‌లో వెళ్లి, పోలిస్ శాఖ వారి అనుమతి తీసుకుని దర్శనానికి వెళ్లే సమయంలో సదరు ఎస్పీ దాడి చేసి కొట్టినట్టు చెప్పారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ప్రోటోకాల్ వెహికల్‌ను అడ్డగించి కొంతమేర ధ్వంసం చేశారన్నారు. ఈ విషయమై జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫిర్యాదు చేషినట్టు తెలిపారు. ఇతర అధికారుల తో పాటు మంత్రికి సైతం ఫిర్యాదు చేయనున్నట్టు వివరించారు. సదరు అధికారిపై చర్యలు తీసుకునే వరకు విధులను బహిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అటవీ అధికారుల సంఘం సర్కిల్ రీప్రజెంటేటర్ సాంబు, ములుగు ఏటూరునాగారం యూనిట్ ప్రతినిధులు నరేందర్, శ్రీనివాస, కోటేశ్వర్, రాజేష్, శ్యామ్ సుందర్, లలితా కుమారి, దీప్ లాల్, రూప్సింగ్, రంజిత్, శేషుకుమార్, రాంప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా క్షేత్రంలో గెలుపోటములు సహజం : మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-టేకుమట్ల



ప్రజా క్షేతంలో గెలుపోటములు సహజమని భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గెలిచినా ఓడిన ప్రజల మధ్యే ఉంటూ ప్రజల పక్షాన పోరాటం చేస్తానన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేయకుంటే ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే గతంలో జరిగిన పనులకు శిలాఫలకాలు వేసుకుంటూ, నూతన సాంప్రదాయాలకు తెరలేపి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా నియోజకవర్గ ప్రజలను బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి. వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలను పొందిన మహనీయుడు రఘుబాబు : కాంగ్రెస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజల మన్ననలను పొందిన మహనీయుడు ఎడ్లపల్లి రఘుబాబు అని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని లక్నవరం గ్రామపంచాయతీ ఆవరణలో దుంపలగూడెం గ్రామంలో మాజీ మండల అధ్యక్షులు ఎడ్లపల్లి రఘుబాబు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తండ్రి, సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి హాజరై విగ్రహా ఆవష్కరణ చేసి రఘు బాబుకు నివాళులఅర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభివృదికి రఘుబాబు సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో చల్వాయి ఎంపీటీసీ గుండె బోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, జిల్లా నాయకులు వేల్పుగొండ పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మద్దాల నాగమణి, జిల్లా నాయకురాలు సూది రెడ్డి జయమ్మ, పులుసం లక్ష్మి, తోకల అహల్య, దుంపెళ్ళిగూడెం గ్రామస్థులు పాల్గొన్నారు.



ఆదివాసీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, రాజేందర్

నవతెలంగాణ-మహాదేవపూర్



ఆదివాసీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూదుల శంకర్, పోలం రాజేం దర్ డిమాండ్ చేశారు. ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో నిర్వ హించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నాయక్‌పోడ్‌ల అత్యధిక జనాభా అధికంగా ఉన్నప్పటికీ గుర్తించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్టీ జాబితాలో ప్రత్యేక నెంబర్ కేటాయించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఏబిసిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ లేకపోవడంతో ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరారు. ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్స్ రద్దు చేసి అర్హులైన వారందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. తమ సంఘం పోరాట ఫలితంగా 2014-2021 వరకు తునికాకు సేకరణదారులకు పెండింగ్ బోనస్ రూ.600 కోట్లు విడుదల చేస్తామని చెప్పి రూ.200 కోట్లు విడుదల చేశారని అన్నారు. మిగిలిన రూ.400 కోట్లు విడుదల చేసి పూర్తిస్థాయిలో లబ్ధిదారుల అకౌంట్లలో వేయాలని కోరారు. ఎండాకాలం సమీపిస్తుందని ఆదివాసీ గ్రామాలలో మంచినీటి ఎద్దటి లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలకు పూనుకుం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాలనేనీ శేఖర్, పెద్ది శేఖర్, నరేష్, గోస్కుల రవీందర్, కుర్రి అంజి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శ



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కుడుముల శేషగిరి, కుమారుడు కుడుముల విష్ణు ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ములుగు జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.



డబుల్ రోడ్డుకు మోక్షం.. ప్రజల హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని పట్టణంలోని గోదావరి నదిపై వంతెన నిర్మాణం కోసం రూ.125 కోట్లు, మండలంలోని కొయ్యూర్ నుంచి రుద్రారం వరకు 13 కిలో మీటర్ల మేర డబుల్ రోడ్డుకు రూ.20 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, నిధుల కేటాయింపునకు కృషి చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొయ్యూర్ నుంచి రుద్రారం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ఎప్పుడెప్పుడని ప్రజల చిరకాల కోరికకు మోక్షం కలిగిందన్నారు. తాడిచెర్ల నుంచి నాగులమ్మ, ఖమ్మంపల్లి టు భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు త్వరలోనే తారు రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సుధీర్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కర్కపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంబాల సుధీర్, ఉపాధ్యక్షులుగా అంబాల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రీకాంత్, కార్యదర్శిగా కన్నూరిబాబు, సహాయ కార్యదర్శిగా దుప్పటి రమేష్, ప్రచార కార్యదర్శి మామిడి ప్రసాద్, కోశాధికారిగా కన్నూరి అఖిల్, గౌరవ సభ్యులుగా జన్నె ఓదెలు, వేల్పుగొండ మహేందర్, తూర్పునూరు రమేష్ గౌడ్, కస్తూరి కుమారస్వామి, మొలుగురి నరసయ్య, ఇటికాల సికిందర్, అంబాల సాంబయ్య, అంబాల ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి శివ అంబాల రాకేష్, జన్ను అశోక్, జన్ను ప్రియా సన్, కస్తూరి మహేష్ కస్తూరి రాంచరణ్, వేల్పకొండ శ్రీను, తాళ్లపల్లి సుధాకర్, తాళ్లపల్లి మహేష్ అంబాల వెంకటేష్, ములుగురి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా 'శ్రీనుబాబు' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం చౌరస్తాలో యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముక్తేశ్వర్ ఆధ్వర్యంలో శ్రీపాదరావు తనయుడు, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహిం చారు. గ్రామశాఖ అధ్యక్షులు చల్లా రమేష్ రెడ్డి,ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ ముల్కాల సాంబశివరెడ్డి, చల్లా మహేష్, సీనియర్ నాయకులు రత్న మహేష్ రెడ్డి, ఒడేటి లచ్చిరెడ్డి,చల్లా మహేష్, జిల్లెళ్ళ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, నేతకానీ జాతీయ అధ్యక్షులు గోమాస సచిన్ నేత ఆధ్వర్యంలో మంత్రి కార్యాలయంలో శీనుబాబబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. మహాదేవపూర్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ బండెల సత్యమ్మ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అంగోతు సుగుణ, కొక్కు పార్వతి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలని ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గానికి వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రుద్రారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం మార్చి 2న మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జన్మదినాన్ని పురస్కరించుకుని స్టేట్ ఫంక్షన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మహాదేవపూర్ : శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వానికి ఎంపీపీ బి రాణీబాయి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజక వర్గం ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు సాత్విక్ కుమార్ రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీల్లో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచాడు. పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని మేరీ మిథ్యాటీస్ పాఠశాలలో చదువు తున్న సాత్విక్ కుమార్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచడంపై తల్లిదండ్రులు ఇందారపు లావణ్య రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 28న సైన్సు దినోత్సవం వరంగల్ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రంలో ప్రశంసా పత్రం అందుకోనున్నారు. విద్యార్థి ప్రతిభ కై గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

భయం వీడితే జయమే..

- పరీక్షల వేళ ఒత్తిడిని దరి చేరనివ్వొద్దు
- ప్రశాంతతో మంచి ఫలితం
- 28 నుంచే ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

2023-24 విద్యా సంవత్సరం మొత్తం చదువులు ప్రత్యేక తరగతులు రివిజన్,సెమీ ఫైనల్ పరీక్షలు,ప్రయోగ పరీక్షలు అన్ని దాటుకుంటూ తుది పరీక్షల వరకు వచ్చే శారు. ఇంటర్ పరీక్షలు చివరి దశ పరీక్షలు అనే సరికి మన సులో ఆందోళన ఉంటుంది. తక్కువ మార్కులు వస్తే, ఫెయిల్ అయితే అనే ఆందోళనతో ఒత్తిడికి గురివుతుం టారు. పరీక్షలు జీవితంలో భాగము మాత్రమేనని ఎంతో భవిష్యత్ ముందు ఉంటుందని విద్యావేత్తలు, మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.నేర్చుకున్న పాఠ్యంశా లను ప్రశాంతంగా చదివితే సరిపోతుందని,ఫలితాలు ఏవిధంగా వచ్చిన స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. గతేడాది రాష్ట్రస్థాయి మార్కులతో అగ్రస్థా నంలో నిలిసిన విద్యార్థులు పలు సూచనలు ఇస్తున్నారు. మరో మూడు రోజులలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 68,ద్వితీయ సంవత్సరం 59, మోడల్ స్కూల్లో ప్రథమ సంవత్సరం 63,ద్వితీయ సంవ త్సరం 64, కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలలో ప్రథమ సంవ త్సరం 15, ద్వితీయ సంవత్సరం 13, రెండు పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాల కలిపి మొత్తం 282 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

ఈ మూడు రోజులు ఇలా చేయాలి..

విద్యార్థులు తెలువారుజామున 5 గంటలకు లేచి రివిజన్ చేయాలి. ఉదయం పూట చదవడంతో పాఠ్యం శాలు తొందరగా మదిలోకి ఎక్కుతాయి.ఎక్కువ కాలం పాటు జ్ఞాపకం ఉంటాయి. రోజువారీ సమయం ప్రకారం సబ్జెక్టుల వారిగా సమయాన్ని విభజించుకోవాలి.పరీక్షలకు మధ్యలో సెలవులు వచ్చిన వాటికంటే వరుసగా ఉన్న పా ఠ్యంశాలను ఎక్కువ సమయం పాటు రివిజన్ చేయాలి. కటినైన అంశాలను రాస్తూ అధ్యయనం చేయాలి. బట్టిపట్టకుండా సబ్జెక్టును సమగ్రంగా అర్థం చెసుకోవాలి. చదివిన అంశాన్ని చూడకుండా కాగితంపై రాస్తూ సాధన చేయాలి. పరీక్షలు పూర్తియ్యే వరకు సెల్ ఫోన్లు,టీవీలు వాటికి దూరంగా ఉండడం మంచిది.



ప్రశాంతంగా చదివితే ఫలితం

ఇంటర్ పరీక్షలు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయి విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలి.పరీక్షలు ప్రారంభం అయ్యాక పరిక్షకు సంబంధించిన పాఠ్యంశాన్ని మాత్రమే చదవాలి.పూర్తియిన పరీక్షల గురించి ఎక్కువగా ఆలోచించకూడదు.ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధిస్తారు.

-దూడ వెంకటేశ్వర్లు మోడల్ స్కూల్ ప్రిన్స్ పాల్

మేడారం జాతర విజయవంతంలో ఉద్యోగుల కృషికి కృతజ్ఞతలు

- టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలురాజు

నవతెలంగాణ- ములుగు



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ మహా కుంభమేళాగా పిలుచు కునే సమ్మక్క సారలమ్మ జాతర 2024 విజయ వంతానికి కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, జిల్లా ఎస్పీ శబరీష్‌కి, అన్ని శాఖల ఉన్నతాధికారులకు, ఉద్యోగ స్తులకు, పోలీస్ సిబ్బందికి, ఆర్టీసీ ఉద్యోగస్తులకు, సహాయ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు ములు గు జిల్లా టీఎన్జివోస్ అధ్యక్షులు పోలు రాజు, సెక్రటరీ చైతన్య మేడి లు ఆదివారం ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది సమయంలోనే జాతర నిర్వహణకు 110 కోట్లకు పైగా నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జాతర పనులను అనుక్షణం పర్యవేక్షించి ఎలాంటి లోపాలు జరగకుండా సకా లంలో అన్ని ఏర్పాట్లు జరిగేలా చూసిన పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నెల రోజులుగా ఉద్యోగులు రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిశలు శ్రమించి జాతర విజయవంతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి అండగా ఉంటామని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఉద్యోగస్తులుగా తమ వంతు పాత్ర నిర్వహిస్తామని ములుగు జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు పోలు రాజు తెలిపారు.



ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

ఐజేయూ జిల్లా నాయకుల హర్షం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి నియామకంపై భూపాలపల్లి జిల్లా ఐజేయు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, కోశాధికారి చింతల కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐజేయు జాతీయ సంఘం జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తోందమన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఇవ్వడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు సాంబయ్య జిల్లా ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి నియామకంపై భూపాలపల్లి జిల్లా ఐజేయు కోశాధికారి చింతల కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐజేయు జాతీయ సంఘం జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తోందమన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఇవ్వడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యులు శనిగల లక్ష్మన్, చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

మహాదేవపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ నూతన చైర్మన్ గా ఐ జెయు జాతీయ అధ్యక్షుడు కే శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల మహాదే వపూర్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేసారు. ఆదివారం వారు మండలంలో మాట్లాడారు. జర్నలిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం,సమస్యల పరిష్కారానికి కషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సట్ల మురళీకష్ణ, రామారావు ,కాత్రేవుల లచ్చయ్య యాదవ్, మిర్జా ముబీన్ అహ్మద్ బేగ్, నజీర్ సుభాష్ చంద్రబోస్ ,శశాంక్,జమీల్,శివ కుమార్, మాజిద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఆదివాసీలకే కేటాయించాలి

- జాతీయ ఆదివాసీ అఖిలపక్ష ప్రజాసంఘాలు(జేఏసీ)

నవతెలంగాణ -తాడ్వాయి



మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసుల కేటాయించాలని జాతీ ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ నాయకులు అన్నారు. ఆదివారం మేడారం-తాడ్వాయి మధ్యనున్న జిన్నెల వాగు పరిసర ప్రాంతంలో ఆదివాసి సంఘాల సమీక్షా సమా వేశం తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేం దర్ అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల జాతీయ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చందా లింగయ్య దొర మాట్లాడారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ హెూదా కల్పించాలని, ప్రస్తుత జాతరలో ఆదివాసి సంఘాలకు, భక్తులకు, సంస్కృతి సాంప్రదాయాలకు, విఘాతం కలిగే విధంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం వ్యవహరించారని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజ కవర్గంలో మెజారిటీ 4.60 లక్షల ఓటు బ్యాంకు ఉన్న ఆదివాసీలను విస్మరించి లంబాడీలకు కేటాయించడంను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటులో ఆదివాసీల బలంతో, 4 ఎమ్మెల్యే సీట్లను ఆది వాసీలు గెలిచారని పేర్కొన్నారు. అది మరిచి పోయి కొంతమంది కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి, ఆదివాసీలను అణగదొక్కే వ్యవహార శైలిని ఆదివాసి సంఘాలు ఖండిస్తున్నాయని మండిపడ్డారు. ఈసారి మహబూబాబాద్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ గాని, ఏ ఇతర రాజకీయ పార్టీలు గాని ఆదివాసులకు కేటా యించని పక్షంలో, ఆదివాసీల శక్తి ఏంటో చూపి స్తామన్నారు. పార్లమెంటు సీటు కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ చందా లింగయ్య దొర అభ్యర్థిత్వమును అధిష్టానం పరిశీలించకుండా... షార్ట్ లిస్టులో ముగ్గురు లంబాడీలను ఢిల్లీకి ప్రతిపాదించడం నిజమైన ఆదివాసీలను విస్మరించడమే అని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ గుర్తించి చందా లింగయ్య దొర కే ఎంపీ సీటు ఇవ్వకపోతే, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఆదివాసీ నాయ కులు, అడ్వైజర్ పొడుగు శ్రీనాథ్, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య, తుడుందెబ్బ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వట్టం నారాయణ దొర, ఆదివాసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు పొదెం కృష్ణ ప్రసాద్, పొదెం రత్నం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజ శ్రీను, వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఈ నెల 27న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాటారం మండలం గంగారం గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు కబడ్డీ సీనియర్ జట ఎంపిక చేపడుతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పండుగ శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షురాలు చందుపట్ల కీర్తిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ జిల్లెల్ల ఓదెలు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 85 కేజీల లోపు బరువుండాలని, ఎంపికైన జిల్లా టీం.. వచ్చే నెల 2 నుండి 4 వరకు నాగార్జునసాగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగు తుందని తెలిపారు. పూర్తి వివరాలకు 7989051161, 9951113831, 7095627920, 9666925225లో సంప్రదించాలన్నారు.

మెపా మద్దతు కోరిన పార్లమెంట్ ఆశావాహ అభ్యర్థి సదానందం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(మెపా) మద్దతు కోరుతూ ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ను పార్లమెంట్ ఆశావహ అభ్యర్థి పరికి సదానందం పుట్ట తిరుపతి ఏడిఈ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. సదానందం వరంగల్ జిల్లా పైడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి. గత 20 సంవ త్సరాలుగా విద్యుత్ సంస్థలో పనిచేస్తూ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తాను అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తన అభ్యర్థిత్వానికి మెపా సంఘం సంపూర్ణ మద్దతు తెలపాలని, తనకు అవకాశం వచ్చి, గెలిస్తే ముదిరాజుల సంక్షేమానికి, విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి అండగా ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ తో పాటు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగుల మొగిలి ముదిరాజు, రాష్ట్ర ట్రెజరర్ పెండెం మధుసూదన్ ముదిరాజ్, ఫౌండర్మెంబర్స్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ ముదిరాజు, గూళ్ల సత్తయ్య, పోతిరెడ్డి సత్తయ్య, బిస రమేష్, పులి ప్రభాకర్, డాక్టర్ పోలు పరమేశ్వర్, హనుమకొండ అధ్యక్షులు భూమా బిక్షపతి, భూపాలపల్లి జయశంకర్ జిల్లాప్రధాన కార్యదర్శి కౌటం రమేష్, కొలిపాక నరసింహ రావు, కట్ల శ్రీధర్, పడమటి నరేష్, రేగుల అరుణ్ ముదిరాజు తదితరులు వారికి మెపా తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

నేడు మండల పరిషత్ ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవిలో నీటి ఎద్దడి నివారణ కోసం నేడు ఉదయం 11 గంటలకు ఎంపీపీ బి రాణీబాయి రామారావు అధ్యక్షతన మండల పరిషత్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని మహాదేవపూర్ ఎంపిడిఓ వేంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు సకాలంలో హాజరై విజయ వంతం చేయాలని ఎంపీడీఓ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు

- ఐజేయు జిల్లా అధ్యక్షుడు షఫీ,ఉపాధ్యక్షుడు సతీష్

నవతెలంగాణ- ములుగు





తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ప్రజాపక్షం న్యూస్ పేపర్ సంపాదకులు మరియు ఐజేయు జాతీయ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి ఐజేయు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండీ షఫీ, ఉపాధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జెర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జెర్నలిస్టులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ రెడ్డి సైతం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తారని అన్నారు. ఐజేయు జిల్లా నాయకులు కొండం రవీందర్, గంపల శివ, వాసు, జాలిగం శ్రీనివాస్, బైకని నటరాజు, చంచు రమేష్, కేతిరి భిక్షపతి, ఒద్దుల మురళీ, ఎనగందుల శంకర్, కొమురయ్య, తదితరులు ఉన్నారు.